పేదల ఆర్థిక బలోపేతానికే సంక్షేమం

- చంద్రబాబు, పవన్‌లు తోడుదొంగలు
- ప్రజలను మోసం చేసేందుకు వారు ఒక్కటయ్యారు
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి, నాయకులు


రాజంపేట టౌన్: వలంటీరుకు కిట్టు ఇస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


ఓబులవారిపల్లె: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న సాయికిషోర్ రెడ్డి

రాజంపేట టౌన్ : చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తోడుదొంగలని ఆ ఇద్దరిని ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఉస్మానగర్ – 2 సచివాలయ పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ప్రజలను మోసం చేసేందుకు మళ్లీ ఒక్కటయ్యారన్నారు. అందువల్ల గత ఎన్నికల్లో లాగానే వచ్చే ఎన్నికల్లో ఆ ఇద్దరికీ ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పాలన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనావుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కళావతి, పసుపులేటి సుధాకర్, సనిశెట్టి నవీన్‌కుమార్, ఏపీఆర్‌డీసీ రాష్ట్ర డైరెక్టర్ జి.గుల్జార్ బాషా, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ తెనుగు కృష్ణారావుయాదవ్, జేసీఎస్ ఇన్‌ఛార్జ్ వడ్డే రమణ, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు కటారు చంద్రశేఖర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, బుజ్జిబాబు, రాజేష్, ఉదయ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందలూరు(రాజంపేట) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ద్వారానే రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని, అందుకే ఆంధ్రాకు జగనన్న అవసరమని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం నందలూరు గ్రామ పంచాయతీలోని షాదీఖానాలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. అందరం కలిసికట్టుగా ఆయన గెలుపుకోసం పని చేద్దామని తెలియజేశారు. అనంతరం సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోడపోతుల సుభాషిని, కో–ఆప్షన్ సభ్యుడు కలీమ్, మాజీ సర్పంచ్ సుభాన్ బాషా, వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్యుగం, విశ్వనాథ్, పెనుబాల, నాగసుబ్బయ్య, ముస్తాక్ బాషా, అరిగే నాని, కాకి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తించి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దఓరంపాడు పంచాయతీలో ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయికిషోర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలు అందక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ముఖ్యమంత్రిగా గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ ఎ.అపర్ణ, సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ గంగాధర్, సర్పంచ్ నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రవిచంద్ర, ఎ.ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

పుల్లంపేట : మండలంలోని వత్తలూరు గ్రామ పంచాయతీలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ ఎం.శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి పంచాయతీ ప్రజలకు రూ. 27.82 కోట్లు లబ్ధి చేకూరుందన్నారు. వచ్చే ఎన్నికలలో మరలా జగనన్ననే ముఖ్యమంత్రిగా ప్రజలు గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాడి ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిద్దవటం : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమ ప్రాధాన్యతను ఇస్తున్నారని వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవహర్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్ అన్నారు. మండలంలోని టక్కోలి గ్రామ సచివాలయంలో బుధవారం సాయంత్రం వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ బోనబోయిన లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నేలటూరు సుబ్బమ్మ, సర్పంచ్ ప్రతినిధులు శివారెడ్డి, వెంకటేష్, ఉప సర్పంచ్‌లు శివరామిరెడ్డి, నాగరాజుశర్మ, ఎల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట : సంక్షేమ పథకాల సారథిగా నిలిచిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాచగుడిపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి వేణుగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంక్షేమ ఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే రాచగుడిపల్లి సచివాలయం సమీపంలో వైఎస్సార్ సీపీ జెండాను వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాదుల్లాబి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రఘురాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుమోహన్ రాజు, చంద్రశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.


సిద్దవటం: సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నేతలు


పుల్లంపేట: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


రాజంపేట: కిట్‌ను అందిస్తున్న ఎంపీపీ మేడా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పుల్లంపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం తహసీల్దార్ నరసింహకుమార్, ఎంఈఓ నాగా తిరుమలరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మణెమ్మలు బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల నిషేధ చట్టం అమలు చేసిందన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కావున మహిళలు 18 సంవత్సరాలు, పురుషులు 21 సంవత్సరాలు నిండిన తరువాత వివాహం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ చక్రాధర్ రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, జయలక్ష్మి, పాఠశాల ఎస్‌ఓ రూత్‌మేరీ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2 నుంచి బ్రహ్మోత్సవాలు

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కుర్నూతల గ్రామం దేవలంపల్లిలో కొలువైన చెన్నకేశవ స్వామి తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 6వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు. శనివారం గణపతి పూజతో ప్రారంభమై, 3వ తేదీ ప్రాతఃకాల పూజ, వేద పారాయణం, హోమాలు 4న పురుష సూక్త, విష్ణు సూక్త, హోమాలు, శ్రీదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి మూలవిరాట్ విగ్రహ ప్రతిష్ఠించబడునన్నారు. 5న మహావిష్ణు సహస్రనామ పూజ, చక్రస్నానం, తీర్థప్రసాదాలు, 6న కళ్యాణోత్సవం ఘనంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పెద్దసంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

అన్నదానం

రామాపురం : మండల పరిధిలోని బండపల్లె టోల్ ప్లాజా వద్ద ఉన్న ప్రేమాలయం వృద్ధాశ్రమంలో గురువారం శ్రీ వాసవీ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ యజమాని నరేంద్రకుమార్ శెట్టి కుమార్తె రిషిత జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి కోశాధికారి హరిష్ చంద్ర తెలిపారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, తిరుమల శెట్టి, సుప్రియ శెట్టి, మదన్‌మోహన్, సుబ్రహ్మణ్యశెట్టి, ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

డిసెంబర్ 15 నుంచి ఆడుదాం ఆంధ్ర

సిద్దవటం : డిసెంబర్ 15వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జరుగనున్నట్లు ఎంఈఓ శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు ఆసక్తి గల క్రీడాకారులు ఆయా గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఖోఖో, క్రికెట్, వాలీబాల్ ఇతర క్రీడా పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంఈఓ అన్నారు.

నట్టల నివారణ మందులు వేయించండి

సిద్దవటం : పశువుల దూడలకు పాడి రైతులు పశువైద్యశాలలకు వెళ్లి నట్టల నివారణ మందులను వేయించాలని సిద్దవటం పశువుల ఆసుపత్రి అసిస్టెంటు డైరెక్టర్ లక్ష్మీదేవి తెలిపారు. మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వాతావరణం మార్పు వల్ల పాడి పశువుల రైతులు బర్రెలు గేదెలను తడవనీయకుండా జాగ్రతలు తీసుకోవాలన్నారు. పశువులకు గొంతువాపు రాకుండా ప్రతి ఒక్కరూ టీకాలు వేయించాలని ఆమె రైతులకు తెలియజేశారు.

పాఠశాలకు ల్యాప్‌టాప్, మైక్‌సెట్ వితరణ


హైస్కూల్‌కు ల్యాప్‌టాప్ అందజేస్తున్న దృశ్యం

సంబేపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.60 వేలు విలువచేసే ల్యాప్‌టాప్, రూ.29 వేలు విలువచేసే మైక్ సెట్‌లను ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డికి ఎస్‌ఆర్‌బి భూషణం శశిభూషణ్ రాజు బుధవారం ఉదయం పాఠశాలలో అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన శశిభూషణ్ రాజు సంబేపల్లె వాసి. ప్రస్తుతం ఈయన భార్య శశిరేఖ పిల్లలతో యూఎస్‌ఏలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌గా స్థిరపడ్డారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు దుశ్శాలువా, పూలమాలతో ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ రమాదేవి, శ్రీనివాసులు, జిల్లా సైన్స్ అధికారి ఎం.ఓబుల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ‘ఉపాధి’పై సమావేశం

చిన్నమండెం : మండలంలోని కస్తూర్బా గాంధీ హైస్కూల్ సముదాయం వద్ద ఉన్న స్త్రీ శక్తి భవనంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి 18వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది చేపట్టిన ఉపాధి హామీ పనులు, వేతనాల చెల్లింపులపై చర్చ జరుగుతుందన్నారు. ఇందులో ఎలాంటి అపోహలు ఉన్నా నివృత్తి చేస్తారని తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులతోపాటు ప్రజలు, రైతులు, ఉపాధి హామీ వేతనదారులు ఉపాధి సిబ్బంది హాజరవ్వాలని ఆమె తెలియజేశారు.

కడప పెద్దదర్గాలో నాయకులు

నందలూరు(రాజంపేట) : రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన కడప పట్టణంలోని పెద్ద దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా స్టేట్ డైరెక్టర్ గుల్జార్ బాషా, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్‌ఏ కరీముల్లా, సంబేపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రారెడ్డి, ఏపీఎస్ఐడీసీ స్టేట్ డైరెక్టర్‌లతో కలిసి జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్‌లు దర్గాను దర్శించుకున్నారు.

వైద్య శిబిరం


వైద్య శిబిరానికి హాజరైన వైద్యులు, సిబ్బంది

ఓబులవారిపల్లె : ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వైద్యులు రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఏపీఎండీసీ ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్టు వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రంలో తిరుపతి నారాయణాద్రి ప్రైవేటు ఆసుపత్రికి చెందిన వైద్యులు గుండె, చెవి, ముక్కు, గొంతు, ఊపిరితిత్తులకు సంబంధించి వైద్య సేవలు అందించారు. దాదాపు 150 మంది రోగులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులను అందుకున్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె పంచాయతీ మాండవ్యానది ఒడ్డున వెలసిన శ్రీ మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఆలయంలోని రాతికట్టడాలను పూర్వంలాగే నిర్మించాలని ఆదేశించడంతో పాడైన విగ్రహాలను కట్టడాలను తొలగించే పనులు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ఉపాధి కూలీలకు 150 పనిదినాలు

డ్వామా పీడీ మద్దిలేటి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి


మాట్లాడుతున్న డ్వామా పీడీ మద్దిలేటి

లక్కిరెడ్డిపల్లి : కరువు మండలం నేపథ్యంలో మండలంలోని ఉపాధి కూలీలకు 150 పని దినాలను కల్పించాలని డ్వామా పీడీ మద్దిలేటి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన 18వ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మండలంలోని ప్రతి ఉపాధి కూలీకి పనులు కల్పించాలని, కరువు పరిస్థితుల నేపథ్యంలో లక్కిరెడ్డిపల్లె మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి 50 పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది కూలీలకు పనులు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచాలన్నారు. డిసెంబర్ మొదలుకొని మార్చి వరకు గ్రామాలలో కూలీలకు పనులు కల్పించేలా తీసుకురావాలన్నారు. రైతులకు సంబంధించి మామిడి మొక్కలు నాటుకున్న వారికి ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించే విధంగా చూడాలన్నారు. ఉపాధిహామీ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని మండలంలోని రైతులకు, ఉపాధి కూలీలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి క్లస్టర్ ఏపీడీ రవికుమార్, ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి ప్రకాష్, శివప్రసాద్, ఎస్‌ఆర్‌పీ భాస్కర్, ఏపీఓ పెంచలయ్య, ఈసీ వెంకటాచలపతి, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ ఆనంద్ విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న డాక్టర్ అరిగె రాంప్రసాద్

నందలూరు(రాజంపేట) : హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సంఘీభావంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న శోభయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం అరవపల్లెలోని శ్రీకృష్ణ గీతా మందిరంలో శోభాయాత్రపై సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి, పాటూరు, నందలూరు, పంచాయతీలలోని వివిధ హిందూ ఆలయాల కమిటీలు, వినాయక ఉత్సవ కమిటీలను కలుపుకొని యాత్రను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 5వ తేదీన ఈ అంశంపై మరోసారి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏనుగల బాలాంజనేయులు, గురివిగారి వాసు, న్యాయవాది ముంగి మోహన్, ఎంబలూరు అనిల్, జయకుమార్ రెడ్డి, గెలివి శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక లోకానికి ‘నండూరి’ సేవలు ఎనలేనివి


నండూరికి నివాళులర్పిస్తున్న నాయకురాళ్లు

రాయచోటి అర్బన్ : కార్మిక, కర్షక రంగాలకు సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు నండూరి ప్రసాద్‌రావు చేసిన సేవలు ఎనలేనివని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు అన్నారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నండూరి ప్రసాద్ రావు 22వ వర్థంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జాతీయోద్యమ కాలంలో బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాల్లో నండూరి ప్రసాదరావు భాగస్వామి అయ్యారన్నారు. స్వాతంత్ర్యానంతరం ఆంధ్రలో కమ్యూనిస్టులపై నిషేధకాలంలో మారువేషంలో తిరుగుతూ కార్మిక, కర్షక సంఘాలు ఏర్పాటు చేస్తూ ప్రజానీకాన్ని జాగృతం చేశారన్నారు. చట్టసభల్లో ప్రజానీకం తరఫున తనవాణిని వాడీవేడిగా వినిపించే వారన్నారు. టీటీడీలో 3వేల మంది కార్మికులను పర్మినెంట్ చేసిన ఉద్యమంలో నండూరి కృషి అమోఘమైందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, ఇందిర, సుహాసిని, ప్రసన్న, ఆశ నాయకురాలు ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారతే కేంద్రం సంకల్పం


గ్యాస్ కనెక్షన్‌ను అందజేస్తున్న అధికారులు

రామాపురం : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ యోజన, ఉజ్వల గ్యాస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభాకర్ ఇండియన్ డిస్ట్రిబ్యూటర్, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి అన్నారు. బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బండపల్లి, కుమ్మరపల్లి గ్రామాల్లోని గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ హైదర్‌వలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాలపై సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. వైద్య శిబిరంలో రోగులకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్షయ వ్యాధి, టీబీ ముక్త్ భారత్ కోసం కేంద్రం సంకల్పించి క్షయ రోగులకు పరీక్షలు నిర్వహిస్తోందన్నారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఉజ్వల కింద పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ బసిరెడ్డి, సర్పంచ్‌లు భారతమ్మ, రవిశంకర్‌రెడ్డి, వైద్యాధికారి వినోద్‌కుమార్, ఈఓపీఆర్‌డీ ఉషారాణి, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించండి

- జోరువానలోనూ సాగిన గడప గడపకూ కార్యక్రమం
- పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల, స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, కొండూరు అజయ్ రెడ్డిలు

పెనగలూరు : మండలంలోని నల్లపరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం జోరు వానలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఓ పక్క తడిచి ముద్దవుతున్నా గొడుగులు పట్టుకొని ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఒక్కో కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలు గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇచ్చిన హామీలకంటే అధికంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. ఎవరికైనా పథకాలు అందకుంటే వెంటనే సచివాలయానికి వెళ్లి ఫిర్యాదు చేస్తే దానిపై విచారణ జరిపి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా పథకాలు ఇస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. జగనన్న మరలా ముఖ్యమంత్రి అయితే ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తే మరి కొన్ని కొత్త పథకాలు అమలు పరుస్తామన్నారు. కావున ప్రతి ఒక్కరూ నిండు మనస్సుతో వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శేతా చక్రపాణి, నాయకులు బండి సానారెడ్డి, లేబాకు వెంకటరెడ్డి, కామనూరు నరసింహారెడ్డి, నాగసుబ్బారెడ్డి, వీర నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు అసైన్డ్ భూములు పంపిణీ వరం

మండలంలోని నల్లపరెడ్డిపల్లి పంచాయతీలో అసైన్డ్ భూముల పట్టాలను బుధవారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూ పట్టాదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పేద వారికి ఒకటిన్నర ఎకరా భూమి ఇవ్వాలని నిర్ణయించడంతో నల్లపరెడ్డిపల్లిలో మొదట విడతగా 79 పట్టాలను పంపిణీ చేశారు. వెంటనే సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది భూములు సర్వే చేసి వారికి భూములు చూపించడం జరుగుతుందన్నారు. పట్టాలు అందుకున్న మహిళా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ రావు, ఎంపీడీఓ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు సానారెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డిలతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

జలకళ పేద రైతులకు జీవకళ


రైల్వేకోడూరు అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్సార్ జలకళ నిరుపేద రైతులకు జీవకళ అని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు బుధవారం తెలిపారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రైతులకు జలకళ ద్వారా మంజూరైన బోర్‌సెట్ కిట్లను పంపిణీ చేశారు. కోడూరు మండలానికి చెందిన పోలి దామోదర్ రెడ్డి, పెనగలూరుకు చెందిన సానిబోయిన సురేంద్రం, ఓబులవారిపల్లెకు చెందిన పొన్నం దేవిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద రైతులను ఏదోఒక విధంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ఆయన రైతులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తీరు రైతులకు శ్రేయస్కరమన్నారు. ఏ రాష్ట్రంలో అమలుకాని విధంగా మన రాష్ట్రంలో రైతులకు అనేక పథకాలు అందిస్తూ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు.

రాజ్యాంగ హక్కుల సాధనకు ఉద్యమం


మాట్లాడుతున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు

రాయచోటి అర్బన్ : రాజ్యాంగ హక్కుల సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దళిత హక్కుల పోరాటసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు అన్నారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బదులుగా మనువాదాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. ఇదేమని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులను బనాయిస్తూ రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదైన వారికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం దారుణమన్నారు. అట్రాసిటీ నమోదైన వెంటనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపే విధానాన్ని పునరుద్ధరించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. పాలకులు హరిస్తున్న రాజ్యాంగ హక్కులను సాధించుకోవడానికి డిహెచ్‌పియస్ అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తోందంటూ చెప్పారు. ప్రజలు పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంచాలహరి, మండెం సుధీర్‌కుమార్, కోశాధికారి సుధాకర్, జిల్లా నేతలు దార్ల నాగేశ్వరరావు, వీరభద్రయ్య, పండరయ్య,శ్రీనివాసులు, గంగులయ్య, ఆదిమూర్తి, శంకర్, రెడ్డెప్ప పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్మిక నాయకులు

రాజంపేట రూరల్ : దళిత సమస్యలు పరిష్కరించాలని డిసెంబరు 4న నిర్వహించే చలో ఢిల్లీ ధర్నాను విజయవంతం చేసుకుందామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సి.రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మణి, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ ఓ.పెంచలయ్యలు పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌అండ్‌బీ వద్ద బుధవారం చలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిర్వహించే ఈ ధర్నాలో దళితులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 21 డిమాండ్ల పరిష్కారం కోసం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కోటి సంతకాలతో కూడిన విజ్ఞాపన పత్రం అందజేయనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తనాని, జి.సిద్దేశ్వర, మల్లికార్జున, ఎం.చిన్న, లక్ష్మయ్య, సాదక్ బాషా, దుర్గయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.